నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 12, ఏప్రిల్ 2024 పేజీలు - 8

## ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి



నల్గొండ జిల్లా బ్యూరో

మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభాకర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వి రమేష్, హౌసింగ్ పిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డుల ఎడి శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది హాజరై మహాత్మా జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పదేండ్లు రేవంత్ రెడ్డే సీఎం

### కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవు
### రేవంత్ నాయకత్వంలో టీం వర్క్‌గా పనిచేస్తున్నాం
### కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు
### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
### హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు
### నోరు అదుపులో పెట్టుకోవాలని వార్నింగ్

నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్రంలో ఈ ఐదేళ్లతో పాటు వచ్చే ఐదేళ్లు కూడా రేవంత్ రెడ్డే సీఎంగా ఉంటారని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండలో నిర్వహించిన రంజాన్ వేడుకలలో పాల్గొన్న అనంతరం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని హరీష్ రావు, బిజెపి ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి కామెంట్స్‌పై మంత్రి ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తామంతా టీం వర్క్‌గా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్లు రేవంత్ రెడ్డి సీఎంగా ఉంటారని అన్నారు. మిగతా 2లో






## ఈ నెల 24న రఘువీర్ రెడ్డి నామినేషన్

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ పార్లమెంట్‌కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఈ నెల 24న నామినేషన్ వేస్తారని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలో క్లాక్‌టవర్ సెంట ర్లో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మంత్రి మాట్లాడుతూ నామినేషన్ రోజున ఉదయం 9 గంటలకు నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 12 గంటలకు నామినేషన్ వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కూడా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ముఖ్యనాయకులంతా తప్పని సరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. రాష్టంలో 14 సీట్లు గెలిపించుకోవాలని తెలిపారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, పేదలందరికి న్యాయం జరుగుతుందని చెప్పారు. రఘువీర్‌రెడ్డి గెలుపుకోసం పార్టీ శ్రేణులంతా కష్టపడి పనిచేయాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి పార్లమెంట కో ఆర్డినేటర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, పద్మావతి, లక్ష్మారెడ్డి, జైవీర్ రెడ్డిలు, ముఖ్య నాయకులంతా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నాగమయ్య కట్ట దేవాలయం అతి ప్రాచీనమైనది

వివరాలు 8లో

### యాదాద్రి అనుబంధమైన శివాలయంలో
## ఈ నెల 20వ తేదీ వరకు వేడుకలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీరామ నవమిని పురస్కరించుకుని యాదాద్రి ప్రధానాలయం అనుబంధమైన శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీసీతారామ చంద్రస్వామి వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. గురువారం ఆలయంలో సీతారామ చంద్ర స్వామి త్రికాల నిత్య పూజాదులు, నీరాజన మంత్ర పుష్పము, అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, ఆలయాధికారులు, పూజారులు పాల్గొన్నారు. ఆలయంలో ఈ నెల 20వరకు వేడుకలు కొనసాగనున్నాయి. ఈ నెల 16న శ్రీసీతారామ చంద్రస్వామి ఎదుర్కోలు మహోత్సవం 17న సీతారాముల కల్యాణం, 18న మధ్యాహ్నం 12గంటలకు శ్రీరాముడి పట్టాభిషేకం, రాత్రి డోలోత్సవం, 19న మధ్యాహ్నం 12గంటలకు శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలు నిర్వహించనున్నారు.

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్




బీబీనగర్, మేజర్‌న్యూస్ : చలి వేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని టోల్‌గేట్ వద్ద గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బూర నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. బాటసారులు, ప్రయాణికులు,ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వేసవి కాలం ఎండలు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడమటి జగన్‌మోహన్ రెడ్డి,గూడూరు నరోత్తం రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు ఇంజమూరి ప్రభాకర్,మాజీ అధ్యక్షులు సురకంటి జంగా రెడ్డి,కాసుల శ్రీకాంత్,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు చారిటబుల్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# నిత్యావసర సరుకుల పంపిణీ

## చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి





కోదాడ, మేజర్ న్యూస్ : బాబు చారిటబుల్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి ఆధ్వర్యంలో 2000 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. పలుచోట్ల మంచి నీటి బోర్లు వేయించినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

# రైస్ మిల్లుల తనిఖీ



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కొమరబండ, తమ్మరబండపాలెం, మునగాల ప్రాంతాల్లోని రైస్ మిల్లులను ఆర్డీఓ సూర్యనారాయణ, తహశీల్దార్ సాయ గౌడ్, ఏసీ రెవిన్యూ అధికారి తదితరులు తనిఖీలు నిర్వహించారు. ధాన్యం సేకరణ గురించి పలు రికార్డులు తనిఖీ చేశారు. రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఇస్లాం మతస్తులకు పాలు పంపిణీ

## మాజీ ఉప సర్పంచ్ నెట్టెం నాగేంద్రప్రసాద్



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : యర్రవరం గ్రామ మాజీ ఉప సర్పంచ్ నెట్టెం నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఇస్లాం మతస్తులకు పాలు పంపిణీ చేశారు. రంజాన్ సందర్భంగా పాలు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ఇస్లాం మతస్తులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను గౌరవిద్దాం

## స్త్రీలు విద్యావంతులు కావాలని కృషి చేసిన మహనీయుడు

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్




చివ్వెంల మేజర్ న్యూస్‌ః మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాదిద్దామని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ పిలుపునిచ్చారు. స్త్రీలు విద్యావంతులు కావాలని పాఠశాలలను పెట్టి విద్య నేర్పిన మహనీయుడని అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఎంజీ రోడ్‌లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీడీవో పిడి మధుసూధన్ రాజ, జెడ్పి సీఈవో వివి అప్పారావు, డిఎస్ఓ మోహన్ బాబు, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిపల్లి కెవీకేను సందర్శించిన నెదర్లాండ్స్ ప్రభుత్వ ప్రతినిధి థియో వాన్ డి సాండే



గరిడేపల్లి మేజర్ న్యూస్‌ః థియో వాన్ డి సాండే, మాజీ సీనియర్ పాలసీ అడ్వైజర్, డెవలప్‌మెంట్ కో ఆపరేషన్ మంత్రి నెదర్లాండ్స్ ప్రభుత్వం పర్యటనలో భాగంగా గడ్డిపల్లి కేవీకెను సందర్శించారు. నెదర్లాండ్స్ ప్రభుత్వ సహకారంతో అనేక పరిశోధన, విస్తరణ ప్రాజెక్టుల ద్వారా గడ్డిపల్లికి మద్దతిచ్చింది. మినిస్ట్రీ ఫర్ కో-ఆపరేషన్‌లో ఈ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్‌గా థియో వాన్ డి సాండే నిధులు సమకూర్చుడంలో, పర్యవేక్షించడంలో చాలా కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో కెవికె సెక్రటరీ యం. స్నేహలత, డైరెక్టర్ ఘంటా అమరేందర్‌రెడ్డి, కెవికె ఇన్చార్జీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డి నరేష్, కేవీకే శాస్త్రవేత్తలు, ఆఫీసు సిబ్బంది,నెదర్లాండ్స్ ప్రాజెక్టు ద్వారా లబ్ది పొందిన రైతులు పాల్గొన్నారు.



# పదేండ్లు రేవంత్ రెడ్డే సీఎం

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీలో ఏక్‌నాథ్ షిండేలు లేరని, గ్రూపులు,లేవని అన్నారు. ఏక్ నాథ్‌షిండే అనే పదం బిజెపి సృష్టించిందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఎన్సిపి, శివసేనను వేరుచేసి సంతతో పశువులను కొన్నట్లు ఎమ్మెల్యేలను కొన్నారని మండిపడ్డారు. అది ఇక్కడ వర్తించదని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో పది గ్రూపులు ఉన్నాయంటూ మహేశ్వర్‌రెడ్డి మట్లాడం పట్ల మండిపడ్డారు. బిజెపిలో గ్రూపులు లేవా అని ప్రశ్నించారు. బండి సంజయ్‌ను దింపి కిషన్ రెడ్డిని ఎందుకు అధ్యక్షుడు చేశారో నీకు తెలుసా అని ప్రశ్నించారు. దళితులను అడ్డం పెట్టుకొని పదేళ్లు ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు. బట్టి విక్రమార్క అంటే మాకు అపారమైన గౌరవం ఉందన్నారు. ఆయన ప్రతిపక్ష నేతగా ఉండడం ఇష్టం లేకనే కేసీఆర్ 13 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొన్నాడని విమర్శించారు. ఇప్పటికైనా హరీష్‌రావు, మహేశ్వర్‌రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలవడం ఖాయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః పవిత్ర రంజాన్ పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు, పార్టీ నాయకులకు ఆత్మీయ పలకరింపు, ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. అనంతరం ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రంజాన్ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీక అన్నారు.

# హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలి

బీబీనగర్,మేజర్,న్యూస్‌ః కుల,మత బేధాలను పక్కనపెట్టి అందరూ సోదరభావంతో మెలగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్‌లు అన్నారు.గురువారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు.స్థానికంగా ఉన్న ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ రంజాన్ వేడుకలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్‌లు పాల్గొని ముస్లిం సోదరలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం లౌకికవాదానికి,మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,పంజాల వెంకటేష్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి మోయిన్,కాసుల రఘునందన్ గౌడ్,తుమ్మ నర్సింహ రెడ్డి,పొట్ట నవీన్‌కుమార్,ఎలుగల నరేందర్,ఎండి మస్తాన్,ఎండి పాష,కాసుల టోని,ముస్లిం పెద్దలు,ముస్లిం సోదరులు,తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పోరేష్ ఈడీ జినుకల శ్యాంసుందర్



తుర్కపల్లి మేజర్‌న్యూస్ ః వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పోరేష్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వెంకటాపురం వేల్పుపల్లి, గుజ్జవానికుంట తండా, మోతారామ్ తండాలో పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి సమస్యపై గ్రామస్తులతో చర్చించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. మిషన్ భగీరథ వాటర్ సప్లై తగ్గినచో గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీకి సంబంధించిన బోర్ వాటర్ నుండి అందరికి సరాఫరా చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో నీటి సమస్య ఏర్పడితే ముందస్తు చర్యలకుగాను వ్యవసాయ బోర్లను అద్దె ప్రాతిపదికన తీసుకొనుటకు, అందుకు సంబంధించిన రైతులను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మెహర్ సాయి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాంబినో పరిశ్రమ ఆధ్వర్యంలో

# రాగిజావ పంపిణీ కేంద్రం ప్రారంభం



బీబీనగర్, మేజర్,న్యూస్ ః మండలకేంద్రంలోని బైపాస్‌లో ప్రతీ సంవత్సరం మాదిగానే బాంబినో పరిశ్రమ ఆధ్వర్యంలో రాగి జావ పంపిణీ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతీ సంవత్సరం బాంబినో పరిశ్రమ యాజమాన్యం తమ వంతు కృషి చేయడం అభినందనీయమని అన్నారు.రాగి జావ పంపిణీ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య, మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి,మాజీ ఎంపీటీసీ మన్నె బాల్‌రాజ్, పంజాల వెంకటేష్ గౌడ్, పొట్ట నవీన్‌కుమార్,ఎర్రబోతు నర్సింహరావు, అజ్గర్ అలీ,బాంబినో పరిశ్రమ ప్రతినిధి రఫీక్ పాల్గొన్నారు.

# శ్రీ సాయి యాదాద్రి సేవ వృద్ధాశ్రమంలో అన్నదానం

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలో గల శ్రీ సాయి యాదాద్రి సేవ వృద్ధాశ్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల శివకుమార్-శైలజ దంపతులు గురువారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. ముఖ్యంగా ఇంతమంది వృద్ధులకు ఆశ్రయం కల్పించి వారిని నిత్య అన్నదానం చేస్తూ వారి బాగోగులు చూస్తున్న శ్రీ సాయి యాదాద్రి సేవ వృద్ధాశ్రమం నిర్వహకులు



అశోక్, శెట్టిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పల్చం రవి ముదిరాజ్, సూర్యదినపత్రిక చౌటుప్పల్ పాత్రికేయులు ఎర్రసాని సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లు అడిగే హక్కులేదు

## మందకృష్ణ మాదిగ




చివ్వెంల మేజర్ న్యూస్ః తెలంగాణలో ఎంపీ టికెట్లు కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ మాదిగలను పూర్తిగా విస్మరించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. మూడు ఎంపీ స్థానాల్లో ఒకటి కూడా ఇవ్వకపోవడం కాంగ్రెస్‌కు దెబ్బతగులుతుందన్నారు. ఎంపీ స్థానాలు మూడు ఉంటే మాదగలకు రెండు రావాలి, కంటోన్మెంట్ మాదిగకు రావాలి ఆ స్థానాలలో మాదగి అభ్యర్థులను ఎంపిక చేయాలి, తెలంగాణలో ఎస్సీలలో 75% మాదిగలు ఉంటే మూడింట్లో రెండు మాదిగలకు ఇవ్వకపోవడం, కంటోన్మెంట్‌తో కలిపి నాలుగు ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో మూడు మాల, ఊరుకి ఒక్కరు కూడా లేని బైండ్లకు ఒక సీటు ఇవ్వడం మాదిగలకు మెండి చేయి చూపించారు దాని సరిదిద్దుకోవాలని, సరిదిద్దుకోకపోతే మాదిగల పల్లెల్లో ఏ ముఖం పెట్టుకొని వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు, ఎంఎస్‌పి జాతీయ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, ముల్కపల్లి రవి, ఎమ్మార్పీస్ జిల్లా కార్యదర్శి బొడ్డు విజయ్, తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక నవయుగ వైతాళికుడు జ్యోతిరావు పూలే

నేరడుచర్ల మేజర్ న్యూస్ః జ్యోతిరావు పూలే 197 జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రధాన కూడలిలో నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బీసీ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దూదిపాల ధనుంజయ మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితమే అసమానతలు లేని ఒక నూతన సమాజం ఏర్పాడాలని ఎంతో తపించి, తను, తన కుటుంబం నిమ్న వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఆ మహానీయుడు స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు, రాపోలు నవీన్, మద్రి నాగేశ్వర రావు, బాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఏఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి.

# ఘనంగా రంజాన్ పండగ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ ముఖ్య సలహాదారుడు ఎడవల్లి నరేందర్ రెడ్డి హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట ఈద్గా దగ్గర (రంజాన్) ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ అక్బర్ ఖాన్, ముస్లిం మైనారిటీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంజత్ ఖాన్, మొహమ్మద్ మహిముద్, మౌలానా షేక్ గౌస్, ఇక్బాల్, అన్వర్ ఖాన్, ఇబ్రహీం ఖాన్, షేక్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాపల శ్రీనివాస్, మైనార్టీ సోదరులు మిత్రులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం ఆలేరు



పట్టణం, యాదగిరిగుట్టలో ఈద్గ వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. బీర్ల ఐలయ్యతో పాటు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలాయి బలాయి తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అన్నారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో అల్లాహ్ ప్రజలందరి కష్టాల తొలగించి శాంతి సంపద ఆనందం ఆరోగ్యం శ్రేయస్సు ఇవ్వాలని కోరుకున్నారు. రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్ష క్రమశిక్షణతో చేసిన ప్రార్థనలు సమత మమతను పెంచుతాయన్నారు. రంజాన్ పండుగ మనుషుల్లో మానవీయ విలువలను, పరస్పర ప్రేమానురాగాలను పెంపొందిస్తుందన్నారు. సమాజంలో సమానత్వం, సోదరభావాన్ని తెలియజేస్తుందన్నారు. రంజాన్ పండుగ ముఖ్యంగా దాన గుణాన్ని నేర్పుతుందన్నారు. మరోసారి ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆ లింగం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చింతపల్లి మండల కేంద్రంతో పాటు వెంకటంపేట, కురుమేడు, కురుమపెల్లి, తక్కలపల్లి, చాకలిసేరి పెల్లి, వింజమూరు, పి.కే.మల్లేపల్లి, గోడకండ్ల, మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, మాజీ సర్పంచులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

చింతపల్లి మండల ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ



సందర్భంగా చింతపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులు నెల రోజుల పాటు అతి పవిత్రంగా ఉపవాసం ఉండి నేడు పవిత్రమైన రంజాన్ పర్వదినంలో ఉపవాస దీక్షలు విరమించి నేడు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హిందూ ముస్లింలు సోదర భావంతో వుండాలన్నారు. రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మదనపురం గ్రామంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ముస్లిం సోదరులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి జంగిటి. నరసింహ, కాంగ్రెస్ నాయకులు జంగిటి శీను, మాజీ ఉపసర్పంచ్ సలీం, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

**కోదాడ టౌన్ :** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ప్రశాంతంగా





ముగిశాయి. పట్టణంలోని ఇస్లాం మతస్తులంతా ఉదయాన్నే సాలార్జంగ్ పేట ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు సందేశాన్ని ఇచ్చారు. మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, నాయకులు సీహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య, కౌన్సిలర్ గందం యాదగిరి, సైదా నాయక్, ముత్యాలు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో పెద్ద మస్జిద్ ఇమాం మౌలానా అబ్దుల్ ఖాద్రి రషాదీ, బాబు చారిటబల ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి, హమీద్ మౌలానా, కౌన్సిలర్లు మదార్ సాహెబ్, షఫీ, షాబుద్దీన్, అల్తాఫ్ హుస్సేన్, బాజాన్, నయీం, ఖాజామొయినుద్దీన్, బాగ్దాద్, బాషుమియా, ఎజాజ్, ముస్తఫా, శమ్మి, బాబా, మజారుద్దీన్ పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** గుడిబండ గ్రామంలో ఇస్లాం మతస్తులు రంజాన్ పండుగను




ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో పవిత్రంగా రంజాన్ పండుగ



వేడుకలు జరుపుకున్నారు. భక్తి శ్రద్దలతో ఉపవాసాలతో గురువారం మసీదులో ప్రార్థనలతో ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై సైదులు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె చాంద్ మియా శుభాకాంక్షలు తెలిపారు.

**మునగాల :** మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాల ఈద్గా ల్లో,మసీదు ల్లొ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.రంజాన్ శుభాకంక్షలు తెలుపు కున్నారు.కాగా ముస్లిం లకు ఎంపీపీ ఎలక బిందు, జడ్పీటీసీ ప్రమీల శ్రీనివాస్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సిపిఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరావు శుభాకాంక్షలు తెలిపారు.

**హుజూర్‌నగర్ :** 30 రోజులు కఠిన ఉపవాసాలతో ప్రార్ధనలు నిర్వహించిన ముస్లీం



సోదరులు రంజాన్ మాసపు నెలవంకను చూసి ఉపవాస దీక్షలు విరమించి ఏప్రిల్ 11 గురువారం నాడు ఈదుల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. పట్టణంలోని లింగగిరి రోడ్డులో గల ఈద్గాలో వేలాది మంది ముస్లింలతో ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్ధనలను ముఫ్తీ మహమ్మద్ గౌస్ ఉద్దీన్ జరిపించారు. సర్వ మానవాళి సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాహ్‌ను ప్రార్దించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లీం సోదరులు పాల్గొన్నారు. అనంతరం పలు పార్టీల నాయకులు ఈద్గాకు వచ్చి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు సందేశమిస్తూ విశ్వ



మానవాళి సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమాం ఎస్ కె సుబాన్ ప్రసంగిస్తూ మహ్మద్ ప్రవర్త ద్వారా సర్వశక్తి వంతుడైన అల్లాహ్ ప్రపంచ శాంతికోసం పంపిన సందేశాన్ని వినిపించారు. ప్రపంచంలోని ముస్లింలు మాత్రమే కాక అనిన జాతులు, మతాల వారు ఆనందంగా ఉండటానికి వీలుగా కరుణ చూపాలంటూ అల్లాహ్‌ను ప్రార్దించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ రహీం షేక్ సుభాని షేక్ సుభాని షేక్ షరీఫ్, షేక్ సైదులు, షేక్ కమల్ షేక్ అక్రమ్, షేక్ ఆదం, షేక్ హైమద్ షేక యాసీన్ అలీ, షేక్ పెద్దగాలి సాహెబ్

**చింతలపాలెం :** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు



మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. రంజాన్‌ను పురస్కరించుకొని చింతలపాలెం మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్ద తేడా లేకుండా భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

తుర్కపల్లి మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు గురువారం రంజాన్



పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంజాన్ మాసంలో 30 రోజులు కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణతో నిర్వహించి ఈ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

**నడిగూడేంలో...**మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాల ఈద్గా ల్లో,మసీదు ల్లొ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.రంజాన్ శుభాకంక్షలు తెలుపు కున్నారు.కాగా ముస్లిం లకు ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు,ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మా శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మండలకార్యదర్శి సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను బిజెపి సీనియర్ నాయకులు మాదగోని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు, అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు, అణగారిన వర్గాల, మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన ధీరుడు, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. భారతదేశ బడుగులకు చదువులు నేర్పిన తొలి మహాత్ముడు బహుజన జీవుల జీవనదీపం, కుల వివక్షతకు వ్యతిరేకంగా, విద్య ద్వారానే సమాజ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, బిజెపి మండల నాయకులు మొగుదాల లింగస్వామి, ఏర్పుల క్రాంతి కుమార్, యాదయ్య, లింగస్వామి, వడ్డపల్లి శంకర్ పాల్గొన్నారు.

**హాలియా :** ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో



హాలియా పట్టణ కేంద్రములో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మామిడి సైదయ్య జగన్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీలందరు కూడా మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో పని చేయాలని మనం ఈ సమాజంలో ఇంత గౌరవంగా బతుకుతున్నాం అంటే కారణం మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే పీడత వర్గాలైనటువంటి ప్రజల తరఫున పోరాటం చేసి ఎంతో గొప్ప వారి జీవితాన్ని మన సమాజం కోసం జీవిత కాలం త్యాగం చేశారు. అలాంటి మహనీయుల సాక్షిగా మనందరం కూడా వారి ఆలోచనని ముందుకు తీసుకువెళ్ళాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు పోట్టేపాక శ్రీనివాస్, ధర్మసమాజ్ పార్టీ నాయకులు సతీష్, బాలకృష్ణ, లింగయ్య, అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి మండల నాయకులు, జిల్లా రమేష్, రవి, ఈశ్వర్, మహేష్, నాగరాజ్, నరేష్ ప్రతీక్, శ్రీకాంత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



**నూతనకల్ :** బడుగు, బలహీన వర్గాల మహిళలకు చదువు ఉండాలని తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు చెప్పించి తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సమాజానికి అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్ నాయక్ అన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి మాట్లాడుతూ నేటి యువత పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అలేరు



పట్టణంలో ప్రభుత్వ విప్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భరతమాత ముద్దు బిడ్డ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి,నిత్య స్ఫూర్తిప్రదాతగా కొనియాడారు. ఈ సందర్భంగా పూలేకి నమస్సుమాంజలి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, నేతలు నీలం పద్మ వెంకటస్వామి, నాయకులు భరత్ గౌడ్, ముకర్ల మలేష్ యాదవ్ ఆంజనేయులు, శ్రీకాంత్, రాపోలు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జయంతి గురువారం యాదగిరిగుట్ట అమరవీరుల



సూపన్ దగ్గర ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిరావు పూలేకు పూలమాల సమర్పించుకున్నారు. కాదురి అచ్చయ్య జిల్లా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అందరూ చదవాలి అందరూ ఎదగాలి అని జ్యోతిరావు పూలే ఆదర్శాలతో ముందుకు రావాలి యువత అందరూ అణగారిన కులాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కర్రె ప్రవీణ్, పర్వతాలు మండల అధ్యక్షుడు అక్కనపల్లి వెంకటరత్న చారి తాపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కొమురయ్య, ప్రసాద్ రజక, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సాంబేష్ పాల్గొన్నారు.

**నడిగూడేం :** మండలంలో అన్ని గ్రామాల్లో మహాత్మా జ్యోతి రావ్ పూలే జయంతి





వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో చేయూత పౌండేషన్ ఆధ్వర్యంలో జోతి రావ్ జయంతి వేడుకలు నిర్వహించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేకల వీరబాబు మాట్లాడుతూ పూలే నాడు సమాజంలో ఉన్న దురాచారాలు రూపు మాపడం కోసం కృషి చేసారన్నారు. పూలే అశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటీసీ గుండు శ్రీనివాస్,జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్,సిపిఎం సీనియర్ నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్,బీఎస్పీ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి యేసు బాబు,కోశాధికారి పాతకొట్ల శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు మేకల గంగరాజు,నాయకులు కంభంపాటి శ్రీను,గుండు విజయ రామారావు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి మండల కేంద్రంలోని మసీదుకు వచ్చి మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, షకీల్, జహంగీర్, మహమూద్, అబ్బాసలీ, రజాక్, ఖలీల్, జానీ, మైబెల్లి, అబ్బాస్, భాష, ఈసు, పాషా, అక్బర్, బిక్షం, సలీం, అలీ పాషా, రహీం భాష, తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** ఆస్క్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే 198వ






జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై పులి వెంకటేశ్వర్లు హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆస్క్ ఫౌండర్, అధ్యక్షుడు బల్లూరి దుర్గయ్య, మాతంగి ప్రభాకర్ రావు, యలమర్తి శౌరి, గందం బుచ్చారావు, రమేష్, ఏ వెంకటేశ్వర్లు, నందిపాటి సైదులు, పిడమర్తి వెంకటేశ్వర్లు, సీహెచ్ కిరణ్, సీహెచ్ రమేష్, గురవయ్య, వెంకటరత్నం, గోపి, భాను ప్రసాద్ పాల్గొన్నారు.

**దేవరకొండ :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని





అంబేద్కర్ చౌరస్తా నందు ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, దేశంలో ఆనాడు జరిగిన అసమానతలపైన తిరుగుబాగు చేస్తూ సమసమాజ నిర్మాణం కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త అని ఎమ్మెల్యే బాలునాయక్ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, డాక్టర్ వేణుదర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, రాంసింగ్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే స్థానిక పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహారెడ్డి, వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్ర గౌడ్, అవిశెట్టి అవిలుమల్లు, బుర్ర శ్రీనివాస్ గౌడ్చ గడ్డం నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ ను ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమని, ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృూఎద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గురువారం రంగారెడ్డి నగర్ 127 డివిజన్, గాంధీ నగర్ లోని ఈద్గా మహమ్మదీయలో రంజాన్ను పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించిన పవిత్ర రంజాన్ ప్రార్థనల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ముస్లిలందరూ ఆనందంగా జరుపుకొని, అల్లా దీవెనలు అందుకోవాలని ఆకాంక్షించారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే ఈ రంజాన్ పండుగను ముస్లింలు అందరూ తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజా మియా, బాబు మియా, జలీల్, మహ్మద్ అన్సార్, పాషా, వాజీద్, షాకీర్, ఫుర్కాన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో ఘనంగా పూలే జయంతి వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. ఈ మేరకు హిమాయత్ నగర్ లో సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ తో కలిసి పూలే 198వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేష్, శ్రీనివాస్, జైస్వాల్, కొండయ్య ,శారద, జగదీష్, అరుణ్ కుమార్ ,ఉమా మహేష్, కిషన్ గౌడ్, ప్రియరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కుల వ్యతిరేక ఉద్యమానికి ఆద్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే

## - ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశంలో కుల వ్యతిరేక ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కొనియాడారు. సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా అంబర్ పెట్, అలీ కేఫ్ వద్ద ఉన్న అయన విగ్రహానికి డాక్టర్ దిడ్డి సుధాకర్ తోపాటు ఆప్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... జ్యోతిరావు పూలే 19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ సంఘ సంస్కర్త మరియు ఆలోచనాపరుడు సమాజంలోని దిగువ స్థాయికి చెందిన బాలికల కోసం మొదటి పాఠశాలను తన భార్య సావిత్రి బాయి పుల్ తో కలసి ప్రారంభించాడని గుర్తు చేసారు. స్త్రీలు మరియు దళితుల విద్య, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, సామాజిక వ్యవస్థ సంస్కరణల కోసం అలుపెరగని పోరాటం చేశాడని, నేటికీ దేశంలోని అనేక మంది యువతకు అయన పోరాటాలు స్ఫూర్తినిస్తున్నాయని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, దివ్యంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేశ్ నేతలు శివాజీ, రాకేశ్ సింగ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు



# 'చైతన్య' కవి సమ్మేళనం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : చైతన్యవిద్యానికేతన్ ఆధువర్యంలో చైతన్యకళానికేతన్ ఆధ్వర్యంలో క్రోధినామ సంవత్సర ఉగాది కవిసమ్మేళనం జగద్గిరిగుట్టలో వ్యవస్థాపకులు శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రొ. ఇటికాల పురుషోత్తం,లింగాగౌడ్,ఘంటా మనోహర్‌రెడ్డి,తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు డా.నాళేశ్వరం శంకరం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ధనం,కామం,మార్కెట్‌లకు నేడుప్రాధాన్యత పెరిగిందని నాళేశ్వరం అన్నారు. ధనస్వామ్యులు,రాజ్యకాంక్ష, మార్కెట్‌లు నేతలనుప్రభావితం చేస్తున్నాయన్నారు. ప్రజలు సరైన ఓటుతో మార్పు తీసుకురావాలని కోరారు. నాగరాజు,అశోక్,పరుశురాములు,మూర్తి, కల్లూరి ప్రభాకరాచారి, కే.కామేశ్వరరావు, చల్లాసరోజన, తిరుపతి రెడ్డి, సాంబశివరావు,ధనమ్మరెడ్డి, విష్ణు ,ఆంజనేయులు, మణికర్ణిక, ,వీరబ్రహ్మం అవుసలి, జి.శ్రీను, కందిమల్ల అమృతారెడ్డి,శ్రీహరి,సత్యవీణ,శంభునికుమార్, గుర్రం మల్లేశ్, సంపంగి నర్సింహా,తంగె ళ్ళపల్లిమోటూరి నారాయణ,శిఖాగణేష్, బాలవర్ధిరాజు,కూర్మాచలం వెంకటేశ్వర్లు,రాజేశ్వరి,పల్లెకోయిల, వేమూరి సత్యనారాయణ,కవిత పాల్గొన్నారు. కవిసమ్మేళనం స్ఫూర్తివంతంగా సాగింది

# రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందిస్తుంది



## : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : రంజాన్ను ముస్లింలందరూ ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని, ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరినట్లు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో రంజాన్ పర్వదిన సందర్భంగా కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం వారి నివాసంలో ఘనంగా రంజాన్వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు కాసాని సుధాకర్, సుజాత, బాలాజీ నాయక్, విజయలక్ష్మి, సీనియర్ నాయకులు రవి కాంత్, సుబ్బారావు, బొర్రా చందు, చంద్రగిరి సతీష్, నాయకులు దశరథ్, నీరుడు యాదగిరి, కమ్మెట కృూఎష్ణ, మహిళా అధ్యక్షురాలు అర్పిత, యువ నాయకులు ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరమత సహనం పాటించి అందరితో సోదరభావంగా మెలగాలి : కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : రంజాన్ పర్వదినం ముస్లింలందరికీ అత్యంత ప్రీతికరమైందని, పరమత సహనం పాటించి అందరితో సోదరభావంగా మెలగాలని భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని ముస్లిం మైనారిటీ సోదరులు రంజాన్ పర్వదినం పండుగ సందర్భంగా భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వారందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరు కూడా సోదర భావంతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# జై భీమ్ గ్లోబల్ కమ్యూనిటీ నెట్‌వర్క్ యాప్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దళితులందరిని ఒకే వేదిక మీదికి తెచ్చి, వారిని ఆర్థికంగా ,సామాజికంగా, న్యాయపరంగా ఆదుకునేందుకు జై భీమ్ గ్లోబల్ కమ్యూనిటీ నెట్వర్క్ యాప్ ఉపయోగపడుతుందని దళిత క్రైస్తవ దండోరా జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. గురువారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో మూలవాసి సిద్ధాంతకర్త మాస్టర్ జి , యాప్ సృూఎష్టికర్త సినీ సంగీత దర్శకుడు రమేష్, మిక్కి అధ్యక్షులు విప్లవ గాంధీ, హైకోర్టు అడ్వకేట్ కొమ్ము ప్రవీణ్ బంద్ సేవా మండలి ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, యాప్ కో ఫౌండర్ జేబీ ప్రసాద్ లతో కలిసి జై భీమ్ గ్లోబల్ కమ్యూనిటీ నెట్వర్క్ యాప్ ను ప్రొ. గాలి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా పదవ తరగతి నుంచి పీజీ చదివే విద్యార్థులకు సబ్ ప్లాన్ పైన వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. వారు తమ రచనలను యాప్ ద్వారా లేదా 99120 43013 నెంబర్ కు ఈనెల 20 లోపు పంపవచ్చునని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లాకు ముగ్గురు చొప్పున బహుమతులు మరియు పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీని అందివచ్చుకున్న జాతే అభివృూఎద్ధి చెందుతుందని చెప్పారు. ప్రపంచంలోని దళితులందరినీ ఏకం చేయడమే ఈ యాప్ లక్ష్యమని అన్నారు. అనంతరం యాప్ ను సృూఎష్టించిన రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. దళిత జాతి ఉన్నతి కోసం, విశ్వవ్యాప్తంగా వ్యాపించిన దళిత కుటుంబ సభ్యులందరినీ ఏకం చేయాలని సమున్నత ఆలోచనతో ఆవిష్కరించిందే ఈ యాప్ అన్నారు. దళిత జాతి బిడ్డలందరూ ఈ యాప్ ను ఉపయోగించుకొని సమాచారాన్ని , విజ్ఞానాన్ని పంచుకోవాలని యాప్ సృూఎష్టికర్త రమేష్ విజ్ఞప్తి చేశారు. దళితుల మధ్య అనుసంధానాన్ని ఏర్పాటు చేసి వారి అవసరాలు తీర్చేదే ఈ దళిత యాప్ అని పెద్దలు స్పష్టం చేశారు.

సూర్య



# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్‌టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్‌టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్‌టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్‌టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్‌టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్‌ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్‌టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్‌టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృషి మొత్తం ప్రకృతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్దాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ పుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్‌ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

సూర్య



# నాగమయ్య కట్ట దేవాలయం అతి ప్రాచీనమైనది

## గోడకొండ్ల గ్రామ ప్రజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మాల్ బస్టాండ్ చుట్టూ ఆర్టీసీ అధికారులు కాంట్రాక్టర్ల సహాయంతో చుట్టూ గోడను ఏర్పాటు చేస్తున్నారు. గోడకొండ గ్రామ ప్రజలు నాగమయ్య మందిరం సమీపంలో ప్రజల సౌకర్యార్థం గుడికి ఇబ్బంది కలగకుండా ప్రహరీ గోడను కొద్దిగా పక్కకు కట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. నాగమయ్య కట్ట దేవాలయం గత కొన్ని వందల సంవత్సరాల చరిత్ర ఉన్నదని స్థానికులు తెలిపారు.

# రైతాంగ సమస్యల పై పోరాటం చేసేది ఏఐకేఎస్

## తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి




నూతనకల్, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసేది ఏఐకెఎస్ మాత్రమేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి అన్నారు. గురువారంవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో అఖిలభారత కిసాన్ సభ (ఏఐకెఎస్) దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న వలస పాలనకు, భూస్వామ్య పీడనకు, కంపెనీ వ్యవసాయంకు, వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెల్లుబికిన రైతుల పోరాటం సంఘటిత పర్చే క్రమం లో ఉత్తర ప్రదేశ్, లక్నో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం జరిగిందని అన్నారు. సాగు దారులకు భూముల పై హక్కు డిమాండ్‌ను జాతీయ డిమాండ్‌గా మార్చిందని అన్నారు.ప్రపంచ ఖ్యాతిని పొందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బెంగాల్ తెబాగ రైతాంగ పోరాటం, కేరళ ఉన్నప్ప వాయిలార్ రైతాంగ పోరాటం, మహారాష్ట్ర, వర్లి, ఆదివాసీ, గిరిజన రైతాంగ పోరాటాల్లో అఖిల భారత కిసాన్ సభ భాగస్వామి అని అన్నారు. ప్రస్తుత దేశంలో కార్పొరేట్ వ్యవసాయంకు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య భాగస్వామి అని అన్నారు.అనంతరం ఏఐకేస్ జెండాను తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కూసు సైదులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు గజవెల్లి శ్రీనివాసరెడ్డి, లింగయ్య, బొజ్జ శీను,సామ వెంకట్ రెడ్డి, కట్ట సత్యనారాయణ రెడ్డి, నాగభూషణం, అనంతుల రాఘవులు, జటంగి లింగయ్య, ఎర్ర ఉప్పల్ రెడ్డి, జగన్, ఇంద్రసేనారెడ్డి, తిరుమలేశు, లింగయ్య పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

## ఫ్యూజ్ ఆఫ్ కాల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిర్శనపల్లి 33కే వి ఫీవర్ కింద గల చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా నేడు ఉదయం 7 నుండి 10 గంటల వరకు 33/11కేవి ఉప కేంద్రం పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ప్రణయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దిర్శనపల్లి, మాచనపల్లి, బిక్కుమల్ల, పెదనెమిల, చిన్ననెమిల, మిర్యాల, ఆలుగునూరు, లింగంపల్లి, కొత్త తండా గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.విద్యుత్ సంబంధించిన సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే తక్షణ పరిష్కారం కోరకు మండల ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఫోన్ నెంబర్ 9491065874కి ఫోన్ చేసి లేదా మండల సబ్ స్టేషన్‌లో గల ఫ్యూజ్ ఆఫ్ కాల్ రిజిస్టర్‌లో నమోదు చేసి మీ సమస్యను తెలియజేసినట్లయితే తక్షణ పరిష్కారం చేయడం జరుగుతుందని కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## వరుస సెలవుల నేపథ్యంలో యాదాద్రిలో భక్తుల రద్దీ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో గురువారం వరుస సెలవులు రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది. వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు,ఆలయ మాఢ వీధుల్లు, కళ్యాణకట్ట, పుష్కరిణి, కొండ పై బస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 40,21,609.

# చైన్ స్నాచర్ల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై రమేష్

బీబీనగర్,మేజర్,న్యూస్ః మహిళలు అప్రమత్తంగా ఉండి దొంగతనాలకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని బీబీనగర్ ఎస్సై రమేష్ అన్నారు.గురువారం మండలంలోని గొల్లగూడెం,మగ్దుంపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు దొంగతనాల పట్ల మహిళలు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అదేవిధంగా జీవాల దొంగతనాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ చైన్ స్నాచర్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు విలువైన ఆభరణాలు వేసుకోని వెళ్లకూడదని అన్నారు.వేసవి కాలం కాబట్టి మిద్దెపై నిద్రించే మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాన్నారు.ఊరు వెళ్లినప్పుడు తమకు సమాచారం ఇచ్చినట్లయితే వారి ఇంటిపై పోలీసు నిఘాను ఏర్పాటు చేస్తామన్నారు.మీ గ్రామాలల్లో అపరిచిత వ్యక్తులు తీరుగుతుంటే ఎటువంటి సందేహం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.జీవాల పెంపకందారులు అందురు కలిసి గొర్రెల మందలను ఒకే చోటు ఏర్పాటు చేసుకోవడం మంచిదని తెలిపారు.దొంగతనాలను అరికట్టడానికి ప్రధాన కూడలిలో పోలీసు నిఘా ఏర్పాటు చేశామని దొంగతనాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.



# పృథ్వీ జయంతి సందర్భంగా అన్నదానం



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి రమేష్ అనితల కుమారుడు పృథ్వి ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందాడు. కాగా గురువారం పృథ్వి 18వ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని వృద్ధ ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులను భారంగా భావించే కుమారులు, తర్వాత తమ పిల్లల ద్వారా ఎదురయ్యే పరిస్థితులను కూడా అవగాహన చేసుకుని తమ తల్లిదండ్రులతో మెలగాలని, మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఏనాడు ఇబ్బందులకు గురి చేయవద్దని, వారిని వృద్ధాప్యంలో మంచిగా చూసుకున్నప్పుడు మన జన్మ ధన్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తొట్ల సుధాకర్, హరీష్, మహేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పందిరి పౌండేషన్ ఆధ్వర్యంలో

# భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మునగాల, మేజర్‌న్యూస్:మండల పరిధి లోని ఆకుపాముల లో ఇటీవల పచ్చిపాల కోటేశ్వరావు అనారోగ్యం తో మృతి చెందాడు.కాగా విషయం తెలుసుకున్న కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి ఫౌండేషన్ ఛైర్మన్ పందిరి  నాగి రెడ్డి మృతుని కుటుంబాన్ని పర్మార్శించి కుటుంబ సభ్యులకు 10 వేల రూ.ల ఆర్థిక సహాయం అందజేసారు. మృతుని కుటుంబానికి భవిష్యత్‌లో అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి పౌండేషన్ సెక్రటరి ఇమ్మడి సతీష్ బాబు,గౌరవ సలహాదారులు యస్,యస్ రావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నల్లబండగూడెం పశు ఆరోగ్య కేంద్రం తనిఖీ



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : జిల్లా పశు వైద్య, సంవర్ధక అధికారి కుమార స్వామి, జూనియర్ పశు వైద్యాధికారి శేఖర్‌తో కలిసి నల్లబండగూడెం పశు ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వేసవిలో పశువుల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పశుగణ అధికారి పోటు వెంకటేశ్వరరావుకు వివరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. వేసవి సందర్భంగా పశువులకు తాగునీటిని తొట్టెల్లో అందుబాటులో ఉంచాలన్నారు. పశుగ్రాసం, గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల గురించి సూచనలు ఇచ్చారు.